నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,15 మార్చి 2024

ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో నాయకులు, జనసైనికులు గురువారం ఘనంగా నిర్వహించారు. 11వ సం.లో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జనసేపార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, ఆధ్వర్వంలో కొర్లపాటివారి పాలెం జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కొర్లపాటి రాజ్ గోపాల్, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు తదితరులు కేక్ కటింగ్ చేసినారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కక్ష సాధింపుల అరాచకపాలనను అంతమొందించి ప్రతిపక్షాలపై దాడుచేస్తున్న అధికార ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని, ఈ ఐదు సం.లలో రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం మోపిన ప్రభుత్వంపై శంఖారావం పూరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పితాని రామకృష్ణ, చింతపల్లి సితారామ ప్రసాద్, సాకా బాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, వీరి రవి, కుడుపూడి రాంబాబు, వంగా చిన్న, చిటికేన నాని, పెచ్చేట్టి గోపి, యర్రశేట్టి నాగేందర్, కోప్పినీడి సాయిసూర్య, వక్కలంక అదిత్య, కానూరి బాబ్జీ, బెండా హరినాథ్, బండారు అబ్బులు, బంధన రంగా, ఉర్రింక బాబి, బోనగిరి భూషణనాయుడు, సుంకర రామదాసు నాయుడు, మట్టపర్తి సోమేశ్వరరావు, ములపర్తి రమేష్, పత్తి దత్తుడు, రంకిరేడ్డి వెంకటేశ్వరరావు, సుధాబత్తుల రమేష్, బండారు అబ్బులు, చిల్లే రాజు, మట్టపర్తి రమేష్, కొటిపల్లి శ్రీనివాస్, కొర్లపాటి దుర్గ ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేను ఫుల్ టైం రాజకీయవేత్తను సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

- నేను బయటి వాడిని కాను మీలో వాడినే మీ వాడినే

- నిడదవోలు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్

పెరవలి, మేజర్ న్యూస్ : నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన బిజెపి టిడిపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా కందుల దుర్గేష్ ను అధికారికంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో మార్చి 13వ తేదీ బుధవారం రాత్రి కందుల దుర్గేష్ పెరవలి మండలం కానూరు గ్రామంలోని వై నాట్ ఫంక్షన్ హాల్ లో పెరవలి మండలం ఉండ్రాజవరం మండలం నిడదవోలు టౌన్ నిడదవోలు రూరల్ మండలాలకు చెందిన జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ తాను రాజకీయాలకు కొత్త కాదని నేను ఫుల్ టైం రాజకీయవేత్తను అని సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు తాను గతంలో ఆరు సంవత్సరాలు శాసనమండలి సభ్యుడిగా చేసిన అనుభవం ఉందని యూత్ కాంగ్రెస్ సభ్యుడిగా ఎదిగిన తాను నిరంతరం ప్రజల కోసం పోరాడుతూనే ఉంటానని ఒక్క అవకాశం ఇస్తే ఎమ్మెల్యే అనే హోదాలో కాకుండా సేవకుడిగా పని చేస్తాను అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు అధిష్టానం ఆదేశం మేరకు రాజమండ్రి రూరల్ నుండి ఇక్కడికి వచ్చానని ఎవరు అభ్యర్థి అయిన పొత్తు ధర్మం పాటించి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపటమే ధ్యేయంగా టిడిపి జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు పని చేస్తున్నారని ఆయన తెలియజేశారు నేను బయటి వాడిని కాను మీలో వాడినే మీ వాడినే అని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు తెదేపా స్థానిక నాయకులను కలుస్తానని వారి ఆశీస్సులు సహకారం తీసుకుంటానని ఆయన అన్నారు. బురుగుపల్లి శేషారావు రెండుసార్లు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చేసి మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తాను కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు అదేవిధంగా ఇప్పటివరకు జనసేన సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. బోగవల్లి ప్రసాద్‌ను తెదేపా సీనియర్ నాయకుడు కుందుల వీర వెంకట సత్యనారాయణ ను కూడా కలుపుకుని వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు నిడదవోలు నియోజకవర్గం ఈ ఐదు సంవత్సరాలు కాలంలో చాలా వెనకబడిందని సంక్షేమ పథకాలు పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని నిడదవోలు అభివృద్ధికి తగిన కార్యాచరణను నాలుగు రోజుల్లో సిద్ధం చేసి మేనిఫెస్టోను విడుదల చేస్తానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు నిడదవోలు నియోజకవర్గంలో సరియైన జాబు ఓరియెంటెడ్ కాలేజీలు లేవని వాటిని తీసుకొని వస్తానని ఆయన యువతకు హామీ ఇచ్చారు అప్పు చేయండి రాష్ట్రాన్ని నడపలేని స్థితికి ఈ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీసుకొచ్చిందని తక్షణమే ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని దీనికోసం జనసైనికులు బాధ్యతాయుతంగా ముందుచూపుతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఇప్పటివరకు నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేసిన బోగవల్లి ప్రసాద్‌తో కలిసి సమన్వయంగా పార్టీ విజయానికి కృషి చేస్తానని ఆయన అన్నారు తక్కువ సమయం ఉండటంతో జనసైనికులు వీర మహిళలు అందరూ సమిష్టిగా తను విజయాన్ని కృషి చేసి తనను గెలిపించి తమ అధినేత పవన్ కళ్యాణ్ కు తనను గిఫ్ట్‌గా ఇవ్వాలని కోరారు ఇప్పటివరకు నిడదవోలు నియో జకవర్గ సమన్వయకర్తగా పని చేసిన బోగవల్లి ప్రసాద్ మాట్లాడుతూ కందుల దుర్గేష్ ను జనసైనికులు అంతా కష్టపడి పని చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరవలి మండలం నిడదవోలు రూరల్ ఉండ్రాజవరం నిడదవోలు టౌన్ ల నుండి జనసేన పార్టీ నాయకులు పాల సత్యవిరాస్వామి రంగా రమేష్ పోలిరెడ్డి వెంకటరత్నం పిప్పర రవికుమార్ వీరమల్లు బాలాజీ కోటిపల్లి మురళీకృష్ణ నందిప శ్రీనివాస చక్రవర్తి ఉలుసు సౌజన్య రేలంగి రాజేష్ ఓదూరి నరసింహస్వామి కోలా సీతయ్యనాయుడు ఆకుల సుబ్బా రాయుడు పొప్పుప్పు సూర్య నాగేశ్వర రావు నాయకులతో పాటు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిటి రోడ్డుకు శంకుస్థాపన

అల్లవరం, మేజర్‌న్యూస్ : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల వినాయకుడు గుడి వద్ద నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు వెళ్లే బీటీ రోడ్డును 88 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే రోడ్డుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, ఎంపీపీ ఇళ్ళ శేషారావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎప్పటినుంచో రోడ్డు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కరించడం వలన గ్రామ ప్రజలందరూ సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్యాం ప్రకాష్, ఎంపీటీసీ దొమ్మేటి శాంతిభవాని, ఎంపీటీసీ బస్వాని పద్మ, మట్టపర్తి షణ్ముఖరావు, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వర రావు, ప్రాజెక్ట్ డి.ఇ అన్యం రాంబాబు, చింతం శ్రీను, అడపా శ్రీను, దొమ్మేటి శివ స్వామి చెల్లుబోయిన రమేష్ పంచాయితీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

అల్లవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర జనసేన పార్టీ ఆదేశాలతో జనసేన పార్టీ అమలాపురం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆదేశాల మేరకు అల్లవరం మండలం అల్లవరం గ్రామంలో జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అల్లవరం సెంటర్‌లో గల జండా స్థూపం దగ్గర జెండా ఆవిష్కరణ జగింది. ఈ కార్యక్రమంలో మోకా బాలయోగి, కంకిపాటి సుబ్బారావు, సందాడి శ్రీనుబాబు, కంకిపాటి వీరబాబు, చికిలే చిట్టిబాబు, వాసంశెట్టి నాగేశ్వరావు, షేక్ ఊసేన్, చేవల వెంకటేశ్వరావు, చిట్నీడి శ్రీనివాస్, మొయిల సోమరాజు, కఠారి సుబ్బారావు, కొనుకు యోగేష్, గుడాల పుల్లయ్యశెట్టి, వంగా దొరయ్యనాయుడు, బండిగుప్తాపు చిట్టివేంకన్న, జిల్లా మరియు మండల జనసేనపార్టీ నాయకులు,వీర మహిళలు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి రాజమండ్రికి చెందిన పెద్దు మిథున్ చక్రవర్తి, ఉషా కిరణ్ దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

ఉమ్మడి అభ్యర్థిని ఉమ్మడిగా గెలిపిస్తాం

- తెలుగుదేశం, జనసేన, బి.జె.పి

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : రంపచోడవరం, నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని మిర్యాల శిరీషను ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించారని,భారీమెజారిటీతో రంపచోడవరం, నియోజకవర్గంలో గెలిపించి తీరుతామని తెలుగుదేశం, జనసేన,భారతీయ జనతా పార్టీ, అధ్యక్షులు ఆచంట శ్రీనివాస రావు,జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, బి.జె.పి.మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, స్పష్టంచేశారు. గురువారం వరరామచంద్రాపురంలో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.వై.సి.పి.పాలనలో అభివృద్ధి పడకేసిందని ఆయన విమర్శించారు. ఉమ్మడి అభ్యర్థి మిర్యాల శిరీష, భారీ మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. శిలాపలకాలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో,రంపచోడవరం నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాశ రావు,మాజీ సొసైటీ అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్,ఐ.టీ.డీ.పీ. మండలకన్వీనర్ ముత్యాల సిద్దు, ఐ.టి.డి.పి మండల కోశాధికారి పెందుర్తి సుదర్శన్ రావు, బూత్ కన్వీనర్ రేవు సింహాచలం, రాష్ట్ర ఎస్టీ సేల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్,మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల, సీనియర్ నాయకులు కనుగుల శ్రీనివాస రెడ్డి, మండల బి.జె.పి. పార్టీ ఓ.బీ.సీ మోర్చా కడుపు వెంకటరమణ, కడుపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం వైసీపీలో అసమ్మతి సెగలు

- నాయకుల అలక, జోరుగా బుజ్జగింపులు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. నాయకులు ఒక్కొక్కరిగా అలక వహించి తిరుగుబాటు జెండా ఎగురవేస్తుండడంతో వారిని బుజ్జగించేందుకు నియోజకవర్గస్థాయి నాయకులు ఆపసోపాలు పడుతున్నట్లు తెలిసింది. అయినా ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా వైసిపి నాయకులు, కార్యకర్తలు వ్యవహరిస్తుండడంతో ఆత్రేయపురం గ్రామంలో పార్టీ కాళీ అయ్యిందని చర్చ జోరుగా సాగుతోంది. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆత్రేయపురం గ్రామం నుంచి నాయకులు భారీ మెజారిటీ అందించారు. అందుకుగాను గ్రామానికి చెందిన మూల స్తంభాల్లాంటి ముగ్గురు నాయకులు వైయస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషి చేయడమే అందుకు కారణమనేది కాదనలేని సత్యం. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామానికి చెందిన ముఖ్య నాయకులకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఒక్కొక్కరిగా పార్టీ విజయానికి పనిచేసేది లేదంటూ అసమ్మతిరాగం వినిపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొట్లాది రూపాయలు ఖర్చు చేసిన తమను కాదని బయట గ్రామంలో పార్కింగ్ పనులతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో చోటా మోటా నాయకులకు అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో ముఖ్య నాయకుడు పార్టీకి బై బై చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మంగళవారం రావులపాలెం సిఆర్‌సి లో జరిగే సమావేశానికి ఆత్రేయపురం గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు హాజరు కావాలంటూ పార్టీ నుండి స్వయంగా పిలుపు వచ్చినా గ్రామం నుంచి ఏ ఒక్క నాయకుడు హాజరు కాకుండా సమావేశానికి దుమ్మా కొట్టినట్లు తెలిసింది. దీంతో ముఖ్య నాయకుడికి ఫోన్ చేసి ఆరా తీయగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేసేది లేదని, ఇతర గ్రామాల నుంచి వచ్చి గ్రమంలో అభివృద్ధి చేసిన నాయకులతోను, చోటామోటా నాయకులతోను ఎన్నికలు నిర్వహించుకోవచ్చు అని ముక్కుసూటిగా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అలాగే మరో ముఖ్య నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పార్టీ కోసం పనిచేసినా తనకు అధికారంలోకి వచ్చాక ఏ విధంగానూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపయోగపడలేదని ఐదు సంవత్సరాలుగా తనకు రావలసిన బిల్లులు చెల్లించకుండా వేధింపులు గురి చేశారని తన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో వచ్చి ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేయటం తన వల్ల కాదని నిర్మొహమాటంగా కబురు పంపినట్లు తెలిసింది. దీంతో నాయకులను ఎలాగైనా బుజ్జగించి పార్టీ విజయం కోసం పాటుపడేలా ఆత్రేయపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను ఒప్పించేందుకు శత విధాల ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

ఏజెన్సీలో గిరిజన రైతులను ముంచుతున్న బహుళ జాతి కంపెనీలు

- ఆందోళన చేపట్టనున్న సిపిఎం

కూనవరం, మేజర్ న్యూస్ : ఏవిటి అనే మిర్చి బాండ్ కంపెనీ నాణ్యత పేరుతో రైతాంగానే నట్టేట ముంచుతుంది మధ్య దళారులకు పర్సంటేజీలు ఇచ్చేవారికి సరుకు అమ్మకాలు జరుగుతున్నది తుపాను కారణంగా మిర్చి తోటలకు మందులు స్ప్రే చేసిన రైతా గారికి మేలు రకం కాదని అని చెప్పి రైతులకు మిరపకాయలు వదిలివేయటం జరుగుతుంది. కొంతమంది రైతాంగం కంపెనీ ఏజెంట్లతో బంధం ఉంటే వారి మిరపకాయలు లోడ్ చేస్తున్నట్లు తెలుస్తోంది అదేవిధంగా విఆర్ పురం మండలంలో ఒక బాండ్ మిర్చి నమో నాలుగు తీసుకొని వెళ్లి దానిలో కొంతమంది రైతులతో లోపాయికరి ఒప్పంద కుదుర్చుకొని కంపెనీకి ఎగమతి చేస్తున్నట్టు తెలిసింది ఈ విషయాలపై సిపిఎం సమగ్ర విచారణ జరిపి కంపెని దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆలోచనతో ఉన్నట్లు సిపిఎం తెలియజేసిది అదేవిధంగా ఈ ప్రాంతంలో పండించినకి ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్లు మరియు కమిటీలు లేక వ్యాపారస్తులు పలు వ్యవసాయ కంపెనీలు మార్కెట్ రేటు కంటే బారి తేడాతో కొనుగోలు చేస్తున్నారు. అయిన ఇక్కడ వున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు. గాని అధికారులు గాని ఏ ఒక్క రోజు పంటల రేట్ల గురించి మాట్లాడటం లేదు. పండిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి అన్న అధికారి లేదు. ఈ సంవత్స రం మిచాంగ్ తుఫాన్ వల్ల అందరు రైతులు నష్టోతున్నారు.అప్పులు తీరే అవకాశం లేదు. అవి కూడా ప్రైవేటు పెట్టుబడులు. ఇంత జరుగుతున్నా అధికారంలో ఉన్న వారికి చిమకుట్టినట్టు లేక పోవడం బాధాకరం. ఏదైతే పండిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి.కంపెనీలు మార్కెట్ రేటు ధర ఇవ్వాలి. ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన పంటలు మిర్చి పొగాకు పంటలకు మద్దతు ధర ఇవ్వాలి ఇప్పించాలి.

గుమ్మరేగుల సర్పంచ్ పాదయాత్ర

- పాదయాత్రకు అపూర్వ స్పందన

- ఉలిక్కిపడిన కొందరు వైసిపి నాయకులు

రౌతులపూడి, మేజర్ న్యూస్ : ప్రత్తిపాడు నియోజకవర్గ రౌతులపూడి మండలం గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ విజయం సాధించాలని గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ప్రతిపాడు నియోజకవర్గం ఇన్చార్జి వరుపుల సుబ్బారావు, సీనియర్ నాయకులు పర్వత రాజబాబు పాల్గొన్నారు. వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ వైసీపీ పార్టీ మీద నమ్మకం నాపై అభిమానంతో రెండు మార్లు పాదయాత్ర నిర్వహించడం పట్ల ఆశీర్వదిస్తున్నానన్నారు. వైయస్ఆర్ పార్టీ అభిమానులు గ్రామస్థాయి గ్రౌండ్ లెవెల్ లో విజయానికి పాటుపడాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు, ప్రజలను ఆకర్షించాయి అన్నారు.అభ్యర్థులు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు,ఎంపి.శెలములశెట్టి సునీల్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని సర్పంచ్ తెలిపారు.మరల వైసిపి విజయం సాధిస్తే ప్రజలుకు అనేక సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నా తల్లి,తండ్రి ఆశీస్సులతో నాలుగు మార్లు సర్పంచ్ గా విజయం సాధించాను.గ్రామస్తులు నాపై ఎంత నమ్మకంతో నా వెనక ఉండి విజయాన్నికి కారకులు అవుతున్నారో,నేను అలాగే వైసిపి పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.ఎన్నికలు ముందు ఇచ్చే తాయిలాలకు ఆశపడే సర్పంచిని కాదన్నారు.పాదయాత్రకు అపూర్వ స్పందన రావడంతో కొందరు నాయకులు ఉలిక్కిపడ్డారు.కులమతాలకతీతంగా ఇప్పటికైనా గ్రామాల్లో పనిచేస్తున్న నాయకులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇన్చార్జి వరుపుల గ్రామాల్లో పని చేసే నాయకులను,డమ్మీ నాయకులను గుర్తించి కమిటీ వేసి ప్రణాళికలు రూపొందిస్తే విజయం ఖాయం అన్నారు.ప్రజలు కోరిక మేరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. గుమ్మరేగుల గ్రామం నుండి కాకినాడ రూట్ హైవేలోని సత్తమ్మ తల్లి గుడి వరకు 25 కిలోమీటర్ల ఒక రోజు పాదయాత్ర నిర్వహించారు. సత్తమ్మ తల్లి ఆలయ చైర్మన్ కే.రామకృష్ణ వైసీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావును,సర్పంచ్ రామకృష్ణ దంపతులను స్వాగతించి ఆలయం మర్యాదలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆయన వెంట వచ్చిన బృందానికి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.జడ్పిటిసి గొల్లు చిన్నదివాన%శీ%,వైసీపీ నాయకులు వాసిరెడ్డి జమీలు, భాస్కర్, డిసిసిబి డైరెక్టర్ పులి మధు,డీజే పురం సర్పంచ్ మిరియాల చిట్టిబాబు ఆయా గ్రామాల వైసిపి నాయకులు,సర్పంచులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

మైనర్ బాలికను వేధించిన నెరంపై ఫోక్సో కేసు నమోదు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మైనర్ బాలికను వేధించిన నెరంపై కడలి దుర్గాప్రసాద్‌పై పోక్స్ చట్టప్రకారం కేసు నమోదైంది. ఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం ర్యాలీ గ్రామానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలిక తండ్రి మృతి చెందడంతో ఒంటరిగా వుంటోంది. ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామానికి చెందిన కడలి దుర్గాప్రసాద్ అనే ముద్దాయి బాలికకు ఫోన్ చేసి తన యొక్క ఫోటోలు ఆన్‌లైన్లో ఉంచుతానని బెదిరించుచున్నట్లు మరియు తను పనిచేసే చోట మరియు ర్యాలీ పరిసర ప్రాంతాల్లో తన యొక్క ఫోటో ఉన్న పోస్టరు ఫ్లెక్సీలపై అంటించి తన నెంబరు ఉంచి కాల్ గర్ల్‌గా చిత్రీకరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడు. బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై కడలి దుర్గాప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు.

గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన

అంబాజీపేట, మేజర్ న్యూస్ : అంబాజీపేటలో వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ మృగాల్లా టీడీపీ, జనసేన సోషల్ మీడియా సభ్యులు వ్యవహరించడం వల్లే నిండు ప్రాణం బలైందన్నారు. గీతాంజలి మృతితో నేర స్వభావంతో వ్యవహరించిన ప్రతీ ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్ కోట బేబిరాణి, ఎంపీటీసీల మండల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, కుసుమ వరలక్ష్మి, మట్టపర్తి హరి, చిట్టూరి రాధాభాయ్, అప్పన శ్రీను, రాయుడు కృష్ణమహేష్, కుసుమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న మాజీ మంత్రి జవహర్ వర్గీయులు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : టీడీపీ కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ టీడీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కే. ఎస్. జవహర్ కు కేటాయించక పోవడం పట్ల అయన వర్గీయులు భగ్గుమంటున్నారు. చంద్రబాబు చేతులో జవహర్ రెండు సార్లు మోసపోయారని, ఇక ఊరుకునేది లేదని, అధిష్టానంతో తాడో పేడో తేల్చు కుంటామని హెచ్చరిస్తున్నారు. గురువారం పార్టీ అధిష్టానం స్థానికేతరుడైన ముప్పిడి వెంకటేశ్వర రావు పేరును ఖరారు చేయడంతో వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దీనిలో భాగంగా జవహర్ ఇంటివద్ద ఉన్న ఫ్లెక్స్ లను జవహర్ అభిమానులు ఆగ్రహంతో చింపి వేశారు. రోడ్డుపై టైర్లను తగులబెట్టి జవహర్ కు అనుకూలంగా నినాదాలు చేశారు. అంతే కాకుండా జవహర్ ను బుజ్జగించడానికి వచ్చిన పార్టీ పరిశీలకుడు సుజనా కృష్ణ రంగారావు ఎదురుగానే తమ నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా జవహర్ విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ తన నిర్ణయాన్ని ప్రకటించిందని, నేను పార్టీ నాయకులు, కార్యాకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. ఏది ఏమైనా ప్రజల వద్దకు వెళ్తానని కొవ్వూరు నియోజకవర్గంలో పోటీలో ఉంటానని స్పష్టం చేశారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. పార్టీ జెండాను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పయ్యాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తీగల రవి, మరో ఉపాధ్యక్షులు చిలకం కన్నరావు, దేవిపట్నం మండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు, చోడవరం ఉపాధ్యక్షులు రాగాల సురేష్, సీనియర్ నాయకులు చుప్పల కన్నబాబు పాల్గొన్నారు.

అడవిలో సంచరిస్తున్న వ్యక్తులు నుండి గన్ స్వాధీనం

- ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని గొంటువానిపాలెం ప్రొటాక్షన్ ఫారెస్ట్ లో బుధవారం రాత్రి టూ. టూ గన్ తో సంచరిస్తున్న ఇరువురు వ్యక్తులు పై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి గన్ స్వాధీనం చేసుకున్నట్లు రాజవొమ్మంగి ఇంచార్జి ఫారెస్ట్ రేంజ్ అధికారి సయ్యద్ సెహంషా తెలిపారు. వారికీ వచ్చిన ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బంది ముందుగా అటవీ ప్రాంతం లో కాపుకాసే పనిలో ఉండగా ప్రత్తిపాడు గ్రామానికి చెందిన బి.లూధర్ బాబు, ఆర్. రామ భాస్కర్ గన్ తో సంచరిస్తుంటే గన్ స్వాధీనం చేసుకుని ఆ ఇరువురి పై కేసు నమోదు చేశామన్నారు. స్వేచ్ఛగా అడవుల్లో సంచరించే మూగ జీవాల జోలికి వెళ్లినట్లయితే ఎంతటి వారినైనా చట్ట ప్రకారం శిక్షంచడం జరుగుతుందని రేంజి అధికారి హెచ్చరించారు. ఈ దాడిలో ఎఫ్ ఆర్ వో సయ్యద్ సెహంషా, ఎఫ్ ఎస్ వో బాలాజీ, ఎఫ్ బి వో రామకృష్ణ, బేస్ క్యాంపు సిబ్బంది వున్నారు.

ఘనంగా శ్రీనగర్ ఆదిత్య 40వ వార్షికోత్సవ వేడుకలు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాల 40 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో "ఉత్సవ్-2024" పేరిట పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ రజని ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇస్రో విశ్రాంత సైంటిస్ట్ యాళ్ళ శివప్రసాద్, గౌరవ అతిథిగా ఆదిత్య పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ న్యూరాలజిస్ట్ డా॥ ఎస్. రమేష్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సభకు అధ్యక్షత వహించిన డైరెక్టర్ శృతిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది పాఠశాల వార్షికోత్సవ వేడుకలు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఛైర్మన్ డా॥ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాల ఆదిత్య విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ప్రిన్సిపాల్ టి. రమేష్ మాట్లాడుతూ ఈసారి ఉత్సవ్-2024 వినూత్న రీతిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్య అతిథి యాళ్ళ శివప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలుగా విద్యార్థులు రాణిస్తేనే వారి భవిష్యత్

బంగారు బాటగా ఉంటుందని అన్నారు. ప్రతీ విద్యార్థి వినూత్నరీతిలో ఆలోచించాలని అన్నారు. డా॥రమేష్ మాట్లాడుతూ తన కలను సాకారం చేసుకునేందుకు ఆదిత్య ఒక వేదిక అయిందని అన్నారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్ పాఠశాల నివేదికను అందించారు. అనంతరం విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. సుమారు 5 గంటల పాటు జరిగిన ఉత్సవ్ -2024 కార్యక్రమం ఆద్యంతం ఉల్లాస

ఉత్సాహభరితంగా ఎంతో స్ఫూర్తి దాయకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు వారి బంధువులు పాల్గొన్నారు. అనంతరం ఛైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, అకడమిక్ కో-ఆర్డినేటర్ రజని, ముఖ్య అతిథి ఇస్రో విశ్రాంత సైంటిస్ట్ యాళ్ళ శివప్రసాద్, గౌరవ అతిథి ప్రముఖ న్యూరాలజిస్ట్ డా॥ఎస్.రమేష్ పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా తమ శుభాకాంక్షలు తెలిపారు.

ఇళ్లు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసి అర్హులందరికీ సం క్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డి నేటర్ దవులూరి దొరబాబు అన్నారు. గురువారం సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామంలో చంద్రంపాలెం, నవర, గొంచాలా ,అచ్చంపేట,ఉండూరు, వేమవరం, కాపవరం, పనస పాడు, పవర , పండ్రవాడ గ్రామాల్లో అందరికీ ఇళ్లు పథకంలో మంజూరైన రిజిస్ట్రేషన్ పట్టాలను దొరబాబు పంపిణీ చేశారు.ఈ పథకం కింద ఇచ్చే పట్టాలకు విలువ లేదన్న ప్రతిపక్షాల విమర్శ లకు దీటుగా వాటికి రిజిస్ట్రేషన్ చేయించి సొంత ఆస్తిపై సర్వ హక్కులు కల్పించి ప్రభుత్వం అక్క,చెళ్ళమ్మలకి అందజేయడం జరుగుతుందని దవులూరి అన్నారు.ఈ కార్యక్రమం ఎం.పి.పి బొబ్బరాడ సత్తిబాబు,జడ్పీటీసీ ఎలిసెట్టి అమృత నరేష్ తదితర గ్రామ సర్పంచ్ లు,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలోకి పలువురి చేరిక

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన అప్ప బత్తుల లోవ రాజు, సీతానగరం గ్రామానికి చెందిన కుదప మురళి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధికి కారకుడైనటువంటి మెట్ట ప్రాంత ఆశాజ్యోతి జ్యోతుల నెహ్రూ గారి నాయకత్వంలో పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీని ప్రధానిగా గెలిపించుకుంటామని జ్యోతుల నెహ్రూని జగ్గంపేట శాసనసభ్యుడిగా అఖండ మెజార్టీతో గెలిపించుకు ంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే బుల్లబులు, ముత్యాల సత్యనారా యణ, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతన నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, వేములకొండ జోగారావు , గూడపాటి పెద్ద, తదితరులు పాల్గొన్నారు.

కె.పెదపూడిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న జనసేన, తెలుగుదేశం పార్టీల నేతలు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం కె.పెదపూడి గ్రామంలో జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొలకోటి నరేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జండా ను కె.పెదపూడి గ్రామశాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమనాథం హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, గుంటూరు మురళీకృష్ణరాజు, మంద రాజేష్, పెచ్చెట్టి హరిబాబు, రాయపురెడ్డి సత్యనారాయణ, చిక్కం పల్లంరాజు, గుద్దటి శ్రీను, చిక్కం ఏసు, తరుమనాథం శ్రీను, మద్దిరెడ్డి పుల్లయ్య, యర్రంశెట్టి వెంకటేశ్వరావు, చిక్కాల వెంకటేష్, తిరుమనాథం చిట్టిబాబు, ఎరుబండి పండు, రాయపురెడ్డి రంగా మరియు వివిద హోదాలలోగల తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నియోజక వర్గం ప్రజలు ఆశీర్వదించాలి

- వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు

సామర్లకోట, మేజర్ న్యూస్ : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పెద్దాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న స్థానికుడునైన తనకు నియోజక వర్గం ప్రజలు ఆశీర్వదించాలని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక సత్యనారాయణపురం రామాల యంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి సీతా రాములు వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ 40 సంవత్సరాల తరువాత పెద్దాపురం నియోజక వర్గంలో స్థానికుడునైన తనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించారని రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నెల రోజుల్లో టిడ్కో గృహాలు అందేలా చర్యలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన టిడ్కో నూతన గృహాలను నెల రోజుల్లో లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. కొవ్వూరులోని టిట్కో గృహాలను తలారి వెంకట్రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చాలని ఉద్దేశంతో రాష్ట్రంలో ఇంతవరకు 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. టిట్కో ఇళ్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందన్నారు. టిట్కో గృహాల వద్ద మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, రోడ్లు డ్రైల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. వాటిని నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. త్వరలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, వైస్ చైర్మన్లు మన్నే పద్మ, గంట్రోతుఅంజలీదేవి, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు రుత్తుల భాస్కరరావు, నాయకులు చిట్టూరి అన్నవరం, వెంద్ర సూరిబాబు, చొప్ప అప్పలనాయుడు, గుర్రే శరత్ మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్, అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రంపచోడవరం టిడిపి అభ్యర్థిగా మిరియాల శిరీష దేవి

రంపచోడవరం/రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా మిరియాల శిరీష దేవిని తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మండలంలోని తంటికొండ పంచాయితీ గింజర్తి గ్రామానికి చెందిన మిరియాల శిరీష దేవి,బి ఏ బి ఈ డి చేసి అత్తగారు ఊరైన అనంతగిరిలో అంగన్వాడి కార్యకర్తగా పని చేసింది. ఇటీవల కాలంలో అంగన్వాడి కార్యకర్తకు రిజైన్ చేసి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో భర్తమఠం భాస్కర్ తోపాటు చురుగ్గా పాల్గొంటుంది. రంపచోడవరం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావుతో బాటు మరో 29మంది కొత్త అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరులో అధిష్టానం చివరి వరకు మిరియాల శిరీష దేవి, వంతల రాజేశ్వరి పేర్లును పరిశీలనలో పెట్టగా మిరియాల శిరీష దేవి(కోయ, ఎస్ టి)కి వరించింది. నియోజకవర్గంలో ప్రజలతోపాటు, సీనియర్ నాయకులు చివరి వరకు కొత్త అభ్యర్థికి ఇస్తే బాగుంటుందనే నానుడి అధిష్టానం పరిగణలోకి తీసుకునిరంపచోడవరం నియోజకవర్గం టీడీపీ,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గా మిరియాల శిరీషా దేవిని ప్రకటించడం జరిగింది. శిరీషా దేవి 1993లో మండలంలోని తంటికొండ పంచాయితీ గింజర్తి గ్రామంలో జన్మించింది. ప్రాథమిక విద్యగింజర్తి లోని, సింగంపల్లి లో హైస్కూల్ విద్య, రాజమహేంద్రవరంలో గ్రాడ్యుయేట్(బిఏ), బిఈడి పూర్తి చేయడం జరిగింది. వివాహానంతరం అత్తగారు ఊరైన అనంతగిరిలో అంగన్వాడి కార్యకర్తగా పనిచేయడం జరిగింది. శిరీష దేవి అత్తమామలు మఠం జోషి,డి ఎస్ అమ్మ లు కింద్రపంచాయతీకి సర్పంచులుగా పని చేశారు. శిరీష దేవి భర్త భాస్కర్ రంపచోడవరంనియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులుగా పని చేస్తున్నారు.

పి.గన్నవరంలో ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పి గన్నవరం మండలంలోని పి గన్నవరం మండల అధ్యక్షులు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ జెడి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాయకులు జనసైనికులు వీర మహిళలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపూడి బోడపాటి వారి పాలెం పి గన్నవరం త్రీ రోడ్ జంక్షన్ లో ఉన్న జనసేన స్తూపం వద్ద జండా ఆవిష్కరణ చేశారు. పి గన్నవరం మండలంలోని జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొని మొదటిగా త్రీ రోడ్డు జంక్షన్ లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి బస్టాండ్ దగ్గర ఉన్న జనసేన స్థూపం వద్ద జండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్ పి గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్.నాగుల్లంక సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి చిట్టిబాబు. పి గన్నవరం ఎంపిటిసి సమాఖ్య అధ్యక్షులు ఆదిమూలం సూరయ్య కాపు మండల యూత్ వింగ్ అధ్యక్షులు తాటికాయల వెంకటేష్ మండల కాపు కో ఆప్షన్ ఎంపిటిసి సభ్యులు షేక్ దొరబాబు లంకల గన్నవరం సర్పంచ్ పసలపూడి రామకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రి వెంకటరత్నం పి గన్నవరం గ్రామ శాఖ కార్యదర్శి కోట రాజేంద్రప్రసాద్ జిల్లా మత్స్యకార కార్యదర్శి మల్లాడి గోపియడ్లఏసు భాస్కరరావు తాటికాయలు శ్రీనివాస్ అడ్డగలసిరి సతీష్ ఏడిద సుభాష్. పాలూరుపని.యర్రంశెట్టి వెంకటరమణ.కొండ చిన్ని. నారినరాంబాబు.గిడ్డి వెంకటేశ్వరరావు.షేక్ సుభాని.గిడ్డిఆనంద్.నేరేడు మల్లిరఘు.తెలగాని కనకరాజు.మట్టపర్తి శ్రీనివాసరావు.పేరాబత్తుల లక్ష్మీనారాయణ.బండి నాగబాబు.బోడపాటి తాతాజీ.కర్రీ దుర్గారావు మండలంలోని జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

- ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, పాలు పంపిణీ

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ 11 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని జనసేన పార్టీమండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ,అన్నారు.గురువారం సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు,పండ్లు,పాలు ఇతర పంపిణీ కార్యక్రమాలు జరిగాయి.. ముందుగా జీడిగుప్ప గ్రామంలో సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం శ్రీరామగిరిలో గ్రామంలో మండలయూత్ లీడర్ పరంకుశం మణికంఠ, మరియు జనసైనికుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన జండా దిమ్మ ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ గా వచ్చి, రేఖపల్లి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల,పాలు, పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఆ తరువాత సంత మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన సభ స్థలికి చేరుకొని నాయకుల ప్రసంగం చేశారు. అనంతరం జనసేన తెలుగుదేశం పార్టీల అధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.తదనంతరం సంతపాకలవద్ద, ధర్మతాళ్ళగూడెంలో ప్రజలకు వెజ్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజల శ్రేయస్సుకోసం,రాష్ట్ర భవిష్యత్తు కోసం, తాపత్రపడే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన సేవాగుణానికి ఎవరైనా ముగ్ధులు అవుతారని అన్నారు. మరికొన్ని రోజుల్లో నియంత పాలనపోతుందని జనసేన, తెలుగుదేశం, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల,జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి,మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ పెడపెట్ల పవన్ కళ్యాణ్,కోట్ల విజయరామరాజు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,నాయకులు పసుపులేటి నవీన్,కార్యదర్శి బురకా కన్నారావు,పెట్ట నాగేంద్ర బాబు,బీరక ప్రకాశరావు,కారం నాగేంద్రబాబు,ముత్యాల సిద్దు,ముంజపు సాయి,ముంజపు శ్రీరామ్,ముత్యాల చంద్రశేఖర్,కట్టం ధర్మరాజు,పెందుర్తి సుదర్శనరావు,నాగేశ్వరరావు, యం.రవి,మడివి నాగు,కారం వెంకటేష్,మిడియం దుర్గ ప్రసాద్,కోట్ల సాయి కుమార్,గొంది చంద్రయ్య,సవలం రాజేంద్ర,పెట్ట దుర్గా ప్రసాద్,ముత్యాల గణేష్ కుమార్, రేవు శివ,నవీన్,పిట్ల రానా ప్రతాప్,గెడ్డం రాజు, జల్లి చంటి ,దుర్గా ప్రసాద్, శ్రీరామగిరి ఉప సర్పంచ్ కొడిచల దుర్గారావు, నాల్లారపు సత్యవతి, పెట్ట వెంకన్న బాబు ,ముత్యాల పోసి బాబు,జలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుట్టింటి ఆసరాలేని మహిళకు ఘనంగా సీమంతం

- గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ తల్లీ మరియు పుట్టింటి ఆసరాలేని సోదరికి సీమంతం కార్యక్రమం గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ గౌరవ మహిళా సభ్యురాలు జనసేన నాయకురాలైన కడలి ఈశ్వరి చేతుల మీదుగా జరిపించామని సంస్థ అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గం యల్ల గ్రామానికి చెందిన వనం సత్యనారాయణ గారి కోడలికి అనారోగ్యంతో వున్న తండ్రి తప్ప పుట్టింటి వారు ఎవరూ లేకపోవడంతో గత సంవత్సరం మర్చి 17వ తారీకున అన్ని వస్తువులు సమకూర్చి ఘనంగా ఆ అమ్మాయి వెంకటలక్ష్మికి వివాహం గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ ద్వారానే జరిపించడంతో పుట్టింటి వారీగా భావించి ఇప్పుడు శ్రీమంతం కూడా చేతుల మీదుగా చేయమని ఆ సంస్థ అధ్యక్షులు కట్టా భాస్కర్ గారిని కోరడంతో గ్రూప్ సభ్యులతో చర్చించి 15 బిందుల (స్వీట్స్)సారేతో శ్రీమంతం చేశామని భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడలి ఈశ్వరి, మెడిశెట్టి ఇజ్రాయిల్, దొడ్డి వీరేంద్ర , అనూసూరి సతీష్ గుత్తుల మురళీకృష్ణ దొంగ శ్రీనుబాబు బైరిశెట్టి వెంకటరమణ కడలి రాంబాబు మరియు గ్రూప్ మహిళలు గ్రూప్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఈ నెల 18 నుంచి ఒంటిపూట బడులు నిర్వహణ

- డివైఇఓ ఆర్.జె.డి.రాజు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఈ నెల 18 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించబడునని పిఠాపురం డివైఇఓ (ఇన్‌చార్జి) ఆర్.జె.డి.రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్‌కుమార్ సూచనల మేరకు ఒంటిపూట బడులు ఉదయం 7.45 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ నెలలో 2వ శనివారములు కూడా పాఠశాలలు పనిచేయాలని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా 10వ తరగతి పరీక్షా కేంద్రాలైన పాఠశాలలకు ఈ నెల 18 నుంచి 23 వరకు సెలవులు ఉంటాయని, ఈ ఆరు రోజుల బదులుగా మార్చ్ 24, 31, ఏప్రిల్ 7, 13, 14, 21 తేదిలలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని డివైఇఓ తెలిపారు.

శ్రీ శృంగార వల్లభ స్వామి రాజగోపురంనకు శంఖుస్థాపన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానంకు సిజిఎఫ్ ఫండ్ నుండి 1.50 కోట్లుతో నిర్మించనున్న రాజగోపురం మరియు ఇతర ఆలయ అభివృద్ధి పనులకు దేవస్థానం ఛైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, దేవస్థాన ఇఓ వడ్డి శ్రీనివాసరావులు, ఆస్థాన పురోహితులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో గురువారం శంఖుస్థాపన చేశారు.

తుని పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 388/2017/ఇ1 తేది. 14.03.2024

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధుల నుండి 1 పనులు మరియు 3 రీటెండరు చేపట్టి పూర్తి చేయుటకు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది.15-03-2024 ఉదయం గం.11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ.

ఫోన్ నెం : 9849905806, 9849919375, 08854-253506

e-mail : tunimunicipality@gmail.com

సం/- ఎ.వెంకటరావు,
కమిషనరు,
తుని పురపాలక సంఘం

ప్రజల ముంగిటికే పాలన - ఎమ్మెల్యే

అనపర్తి, మేజర్ న్యూస్ : సచివాలయం ద్వారా ప్రజల ముంగిటకే పాలన అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని, పెడపర్తి గ్రామంలో 43.60 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం భవనం మరియు 23.94 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేయబోవు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అట్లే నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా 70 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నిజం చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బడదనాంపల్లి టేక్ ప్లాంటేషన్ పరిశీలించిన సబ్ డిఎఫ్వో

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని బడదనాంపల్లి టేక్ ప్లాంటేషన్ ను సబ్ డి ఎఫ్ వో శ్రీ రామారావు గురువారం పరిశీలించారు. 1965,66,67లో నాటిన టేకు 59హెక్టర్లలో కోతకు సిద్ధం గా ఉన్నట్లు ఆయన తెలిపారు. అలానే కిమ్మాలిగడ్డలో1963లో ప్లాంటేషన్ 41.68 హేక్టర్లో ఉందన్నారు. పై అధికారులు నుండి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం కార్యాలయం వద్ద నెల వారి సమావేశం నిర్వహించారు. అటవీ రక్షణ, వన్యప్రాణుల రక్షణపై సిబ్బంది కి సూచనలు చేశారు. అనంతరం ఎఫ్ బి వో గా పదోన్నతి పొందిన పి. లక్ష్మిని సన్మానించారు. ఎఫ్ ఆర్ వో సయ్యద్ సెహంషా, ఎఫ్ ఎస్ వో రాము,రైటర్ మధు, ఎఫ్ బి వో నాగేశ్వరావు, సిబ్బంది వున్నారు.

ఉత్కంఠకు తెర..

-గోపాలపురం తెదేపా అభ్యర్థిగా మద్దిపాటి
-అధికారికంగా ప్రకటించిన అధినేత
కొవ్వూరు అభ్యర్థిగా ముప్పిడి-ఇద్దరినీ శాంతింపజేసిన చంద్రబాబు
-ఇక యుద్ధానికి సన్నద్ధమవుతున్న నేతలు

గోపాలపురం, మేజర్ న్యూస్: గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపికపై ఎట్టకేలకు సందిగ్ధం వీడింది. తెదేపా అధినేత చంద్రబాబు గురువారం ప్రకటించిన 34 మంది అభ్యర్థుల జాబితాలోగోపాలపురం తెదేపా అభ్యర్థిగామద్దిపాటి వెంకటరాజు పేరును అధినేత అధికారికంగా వెల్లడిచారు. దీంతో ఎప్పటి నుంచో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఏడాదిన్నర క్రితమే పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గోపాలపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వెంకటరాజు పేరును మండలంలోని దొండపూడిలో ప్రకటించారు. అప్పటికే 2014లో ఈ నియోజకవర్గంలో పోటీ చేసి గెలుపొందిన ముప్పిడి వెంకటేశ్వరరావు మళ్ళీ టిక్కెట్ ను ఆశించడంతో చంద్రబాబు ప్రకటనతో బంగపడ్డారు.. దీంతో వెంకటేశ్వరరావు వర్గం తిరుగుబాటు బావుట ఎగురవేసింది. ఈ నేపథ్యంలో దాదాపు ఏడాదిన్నర నుంచి నిరసన సగలు, అసమ్మతి గళాలు వినిపిస్తున్నాయి. ఈ అసంతృప్తుల నేపథ్యంలో మద్దిపాటుకు బదులు వేరే వ్యక్తికి సీటు కేటాయిస్తారి తీవ్ర ప్రచారం సాగింది. కానీ అధిష్ఠానం ముళ్ళపూడి అభ్యర్థిత్వాన్ని బలపరచి తుది నిర్ణయం వెల్లడించారు. కొవ్వూరు ముప్పిడికి ఇవ్వడం వల్ల తాజాగా కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముప్పిడి వెంకటేశ్వరరావుకు అధిష్ఠానం టిక్కెట్టు కేటాయించడంతో గోపాలపురం నియోజకవర్గంలో నెలకొన్నటువంటి అసమ్మతి సెగ చల్లారినట్లు అయింది. ఇలా ఉండగా కొంతమంది పెద్దలు ముప్పిడి వెంకటేశ్వరరావుకు సీటు కేటాయించిన ఇంకా గురువుగానే ఉన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వర్గ విభేదాలు నాయకత్వ లోపం వంటి సమస్యలు ఉన్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పొరపాట్లను చక్కదిద్దాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసమ్మతి వర్గాలను ఒక తాటి మీదికి తేవటం మద్దిపాటి వెంకట్ రాజుకు కత్తి మీద సాములా మారిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అసమ్మతిని చక్కదిద్దుకోకపోతే గెలుపు కష్టమని స్పష్టం చేస్తున్నారు.

– జనసేన, భాజపా కలిసి వస్తాయా...?

మరోవైపు మద్దిపాటి వెంకట రాజుకు అధికార పార్టీ నుంచి అసంతృప్తి ఉండటం ఒక కోణం అయితే తెలుగుదేశం పార్టీ మిత్రపక్షాలైన జనసేన, భాజపా నుంచి కూడా అసంతృప్తి నెలకొంది. ఎందుకంటే ఎప్పటినుంచో సీటు ఆశిస్తున్న జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజుఇక్కడసీటునుతెలుగుదేశంపార్టీకి కేటాయించడంతో అసంతృప్తిగా ఉన్నారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ నుంచి గెల శ్రీనుబాబు కూడా టికెట్టు ఆశించారు.

ఈ కారణాలవల్ల ఇరు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి సహకారం అందిస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ రెండు అంశాలు మద్దిపాటి వెంకట రాజుకి తలనొప్పిగా మారాయి ఈ అంశాలు ఎన్నికల గెలుపుపై కీలకంగా మారనున్నాయి అసంతృప్తితో ఉన్న నేతలను అటు మిత్రపక్ష పార్టీలైన జనసేన భారతీయ జనతా పార్టీని సమన్వయం చేసుకొని ముందుకు వెళితేనే విజయం సాధించవచ్చు అని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రస్తుత హోం శాఖ మంత్రిగా పనిచేస్తున్న తానేటువంటి గట్టి పోటీ ఇస్తున్నారు. గతంలో ఈ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా పనిచేసిన ఆమెకు ఈ నియోజకవర్గంలో అనేకమంది పరిచయస్తుండటం గతంలో కార్యకర్తలు నాయకులతో ఎంతో సాన్నిహిత్యం ఉండటం ఆమె గెలుపు నల్లేరు మీద నడికేనని పలువురు తెలియజేస్తున్నారు. మద్దిపాటి ఉన్నటువంటి అన్ని ప్రతికూలతలను ఎదురొడ్డి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు అంచనా. అభ్యర్థి ఎంపిక ప్రక్రియ ఒక ఎత్తు అయితే గెలుపు కోసం పోరాటం చేయటం మరో ఎత్తు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోటగున్న గోపాలపురం ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

బీసీ మహిళ గీతాంజలి మృతికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలి

– సీఎం జగన్, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి డాక్టర్ అనుసూరి పద్మలత బహిరంగలేఖ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బీసీ సామాజికవర్గానికి చెందిన గీతాంజలి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి,వైద్య విభాగం తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత కోరారు. ఆమె ఆత్మహత్య చేసుకునే విధంగా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక బీసీ మహిళకు వైసీపీ ప్రభుత్వం ఇంటిపట్టా ఇచ్చిన సందర్భంగా గీతాంజలి తన సంతోషాన్ని వ్యక్తపరిచినందుకు కొందరు సోషల్ మీడియా ద్వారా ఆమెను మానసిక క్షోభకు గురిచేయడం వారి పైశాచికత్వానికి పరాకాష్ట అని మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఎవరు ఎవరిని మానసిక ఆందోళనకు గురిచేసినా అలాంటివారిపై పార్టీలకు అతీతంగా శిక్షపడేలా చర్యలుతీసుకోవాలన్నారు. గీతాంజలి మృతికి కారకులైన వారికి రాష్ట్రంలోని మహిళలు, యువతులు గుణపాఠం చెప్పాలని డాక్టర్ అనుసూరి పద్మలత పిలుపునిచ్చారు. అలాంటివారి మీద తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డాక్టర్ అనుసూరి పద్మలత గురువారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ప్రతిపక్ష నాయకుడు, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి,జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు బహిరంగలేఖ రాశారు.

అధికలోడుతో ఇసుక రవాణా చేస్తున లారీ సీజ్

కొవ్వూరు, మేజర్ న్యూస్ : అధికలోడుతో ఇసుకను రవాణా చేస్తున్న లారీలను కొవ్వూరు డిఎస్పీ కే.సిహెచ్ రామారావు గురువారం పట్టుకున్నారు. కొవ్వూరు నుంచి నందమూరు వైపు వెళుతున్న లారీలను నిలిపి రికార్డ్ లను తనిఖీ చేశారు. అధిక లోడుతో వెళుతున్నట్టు గుర్తించి, లారీలను కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇసుక అధికలోడు వల్ల స్పీడ్ బ్రేకర్ల వద్ద లారీల నుండి జారిపడి కింద రోడ్డు మీద పడిపోతుందని, దానివల్ల వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని డీఎస్పీ తెలిపారు.

పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

– ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి విద్యుత్ సబ్స్టేషన్లు మరమ్మతులు కారణంగా మార్చి 15వ తేదీ శుక్రవారంఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంట వరకు పెరవలి 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు మరమ్మత్తులు.మరియు ఖండవల్లి ఫీడర్, మల్లేశ్వరం ఫీడర్, మరియు పెరవలి ఫీడర్, మరమ్మత్తులు మరియు త్రీ కట్టింగ్ నందు భాగముగా ఖండవల్లి, అన్నవరపుపాడు, పిట్టలవేమవరం, నల్లకులవారిపాలెం, ముక్కామల, కొత్తపల్లి, కాపవరం, పెరవలి, అజ్జరం, తీపర్రు, కాకరపర్రు, వెంకటరాయపురం, మరియు పరిసర గ్రామ ప్రాంతములకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగుతుందని విజిట్ వినియోగదారులు సహకరించాలని నిడదవోలు విద్యుత్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు కోరారు వ్యవసాయ విద్యుత్ సమయములు ఉదయం 05:00 గంటల నుండి 08:00 తదుపరి మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్రము 06:00 గంటలవరకు మార్చడమైనది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

మహిళలకు వరంగా "కలలకు రెక్కలు"

– ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : మహిళలకు వరంగా, మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ "కలలకు రెక్కలు" పథకం ద్వారా ముందడుగు వేయడం జరిగిందని పెద్దాపురం శాసన సభ్యులు, పెద్దాపురం తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం ఆయన సామర్లకోట మండలం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ "కలలకు రెక్కలు" అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని చంద్రబాబు మహిళల కోసం తీసుకొచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని రావడం జరిగిందన్నారు. మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. రాష్ట్రంలోని ఏ ఆడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకం అడుగులు వేయిస్తుందన్నారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ రుణాలకు తెలుగుదేశం – జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హమీ) వహిస్తుందన్నారు. ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ– జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందనీ ఆయన అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం – జెనసేన ఉమ్మడి నాయకత్వాన్ని బలపరచాలని ఎమ్మెల్యే రాజప్ప కోరారు.

రెండో రోజు కొనసాగిన టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయ కలయిక

– కాట్రావులపల్లి లోఘనంగా జనసేన 11ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
– టిడిపి, జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూను గెలిపించుకుంటాం
– ముక్తకంఠంతో మద్దతు ఇచ్చిన జగ్గంపేట మండలం జనసైనికులు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులతో రెండవ రోజు జగ్గంపేట మండలంలో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసి ముందుగా కాట్రావులపల్లి గ్రామంలో చేరుకున్నారు. కాట్రావులపల్లి టిడిపి, జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కాట్రావులపల్లి గ్రామంలో జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు జ్యోతుల నెహ్రూ స్వీట్లు పంపిణీ చేశారు. టిడిపి ,జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తల ఆత్మీయ కలయిక కాట్రావులపల్లి, సీతానగరం, జె.కొత్తూరు, సీతారాంపురం, రాజపూడి, కృష్ణాపురం, వెంగయమ్మపురం, మల్లి సాల, గోవిందపురం, మన్యం వారి పాలెం, జగ్గంపేట, గ్రామాల్లో ఉమ్మడి కార్యకర్తల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి బోదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిఠాపురం నుంచి ఉమ్మడి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ ను ఎంత మెజారిటీ గెలుచుకుంటామొ అంతే మెజార్టీతో ఈక్కడ జ్యోతుల నెహ్రూ అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి జన సైనికులు అందరూ కష్టపడాలి అని అన్నారు. ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ సూర్యచంద్ర ఎనిమిది సార్లు తిరిగాననిచెప్పుకుంటున్నాడని మనం 16 సార్లు తిరిగి జ్యోతుల నెహ్రూ కి కాట్రావులపల్లి గ్రామం నుండి 900 మెజార్టీ ఇద్దామని అన్నారు. జ్యోతులనెహ్రూ మాట్లాడుతూ జనసేన పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న పవన్ కళ్యాణ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి మనందరం కూడా ప్రచారంలో సహకరిద్దామని అన్నారు. టిడిపి కార్యకర్తలను ఏ విధంగా చూసుకుంటాను అదేవిధంగా జనసేన బిజెపి కార్యకర్తలను కూడా చూసుకుంటానని చిలకలూరిపేట సభలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీన, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించే అవకాశం ఉందని అన్నారు. నేను గెలిచిన తర్వాత నాలుగు ప్రధాన అంశాలు ప్రామాణికంగా నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజారాజ్యం పార్టీలో నేను పోటీ చేస్తే కాట్రావులపల్లి గ్రామం నుండి 1684 ఓట్లు మెజార్టీ ఇచ్చారని ఇప్పుడు 2000 మెజార్టీ దాటి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కుంచె తాతాజీ, జనసేన నాయకులు పాలిశెట్టి సతీష్, వులిసి ఐ రాజ్, మొగిలి గంగాధర్, మున్నా సురపురెడ్డి నరేష్, ఆయా గ్రామాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పెద్దాపురం అభ్యర్థి విజయం తథ్యం

– జనసేన ఆవిర్భావ దినోత్సవంలో ఇంచార్జి బాబు

సామర్లకోట, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వాత్రిక ఎన్నికల్లో పెద్దాపురం నియోజక వర్గంలో తెదేపా – జెనసేన కూటమి విజయం సాధించడం తథ్యం అని జెనసేన పెద్దాపురం నియోజకవర్గం ఇంచార్జి తుమ్మల రామస్వామి (బాబు) ధీమా వ్యక్తం చేశారు. జెనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సామర్లకోట పట్టణంలోని గాంధీ నగర్‌లో పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి బాబు మాట్లాడుతూ 2019 ఎన్నికల తరువాత 2023 వరకూ ఆంధ్ర రాష్ట్రం అంధకారంలోకి వెళ్లి పోయిందన్నారు. జారఖాండ్, భీహార్ రాష్ట్రల కన్నా దారుణంగా రాష్ట్రం వెనకబడిందన్న. సమాజంలో మార్పు తీసుకు రావాలనే నినాదంతో జెనసేన ఆవిర్భవించగా మహిళలు, యువత తమ పార్టీని కోరుకుంటున్నారన్నారు. కాగా అక్రమ కేసుల కారణంగా చంద్రబాబు ను జైలులో కలిసి తమ నాయకులు పవన్ కళ్యాణ్ మద్దతుగా ప్రకటించారన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు కావాలని ప్రజలు కోరుతున్నందున కూటమి గెలుపు జరిగి తీరుతుందన్నారు. తెదేపా తో కలసి అధినేతలు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ముందుకెళుతున్నట్టు ఆయన చెప్పారు. కాగా త్వరలో తెదేపా, జెనసేన కూటమి బిజెపి తో సమావేశమై నిర్ణయాలు తీసికో నున్నామని, దానిలో జెనసేన నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా నిర్ణయాలు జరిగితే సరేనని, లేదంటే తమకు ఎలాంటి అగౌరవం తెదేపా నాయకుల ద్వారా జరిగినా తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఇంచార్జి బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పతాకాన్ని ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సరిజా వాసు, మాంచెం సాయి, పిట్టా జానకి రామారావు, అత్తిలి కృష్ణ, మందపల్లి చినబాబు, తుమ్మల ప్రసాద్, ఓబిలిశెట్టి గుణ్ణి, పెంకే వెంకట లక్ష్మి, పన్నీరు వెంకటేశ్వర రావు, కారణం కామేశ్వర రావు, తోట సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ, ఆసరా అమలుపై వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి శిక్షణ

కూనవరం,మేజర్న్యూస్ : చింతూరు డీఎంఅండ్ హెచ్ వో డా. పి.పుల్లయ్య , డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. దేవిడ్ ఆదేశాల మేరకు గురువారం గురువారం కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆరోగ్యశ్రీ ఆసరా అమలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఆసుపత్రిలో కాన్పుల కోసం వచ్చే వారికి ఆరోగ్య శ్రీ పథకం అమలు జరిగే విధంగా ఆన్లైన్ చేసే విధానంపై ఆయా పీహెచ్ సీ వైద్యాధికారులకు స్టాఫ్ నర్సులకు ఈ అవగాహన కల్పించడం జరిగింది. కాన్పులకు పీహెచ్ సీలకు వచ్చే వారి వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయడం ద్వారా లబ్దిదారులకు ఆరోగ్య ఆసరా ద్వారా రూ. ఐదువేల ప్రయోజనం తో పాటు ఆసుపత్రికి కూడా మరో ఎనిమిది వేలు పడే అవకాశం ఈ పథకం ద్వారా అమలు కానున్నది . కనుక ఆరోగ్య పథకం అన్ని పీహెచ్ సీలలో అమలు చేసేందుకు ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిపాక, గౌరిదేవిపేట, కూటూరు, రేఖపల్లి, జీడిగుప్ప వైద్యాధికారులు డా. ప్రత్యూష , డా.దేవినాగ్ , డా. ప్రగ్న , డా.సూర్య , సూపర్వైజర్లు డి.శ్రీనివాస్,సీతమ్మ,పున్నమ్మ,ఆరోగ్య శ్రీ సిబ్బంది డి.సర్వే శ్వరరావు ,పి.సుహాసిని,స్టాఫ్ నర్సులు అప్పాయమ్మ , దుర్గ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

12 ఇసుక లారీలు పట్టివేత

– అంతర్ రాష్ట్ర అనుమతి పత్రాలు లేకుండా రవాణా – అధిక లోడుతో కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుక తరలింపు
– ఐటిడిఏ పీవో ఆదేశాల మేరకు లారీలు సీజ్ చేసిన ఎటపాక పోలీసులు

ఎటపాక, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం తురుపాక గ్రామం నుంచి అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలాలోకి ప్రవేశించిన 12 ఇసుక లారీలను చింతూరు ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు ఎటపాక తహసీల్దార్ పృథ్వి ఆధ్వర్యంలో ఎటపాక సీఐ రామారావు నేతృత్వంలో ఎటపాక పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక తహసీల్దార్ పృథ్వి, ఎటపాక సీఐ రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తురుపాక గ్రామం నుంచి అంతర్ రాష్ట్ర అనుమతి పత్రాలు లేకుండా, అధిక లోడుతో కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు అని, ఇలా అంతర్ రాష్ట్ర అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అని, అలా లేని ఇసుక లారీలను తప్పనిసరిగా సిజ్ చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా' పై' డే

– శాస్త్రాలలో గణిత శాస్త్రం రారాజు
– డాక్టర్ బిఈవిల్ నాయుడు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, గణిత శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ' పై' డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. గణిత శాస్త్ర సాధనలో పై కీలక పాత్ర వహిస్తుంది. పై యొక్క విలువ 3.14159...ఈ విలువ ఆధారంగా గణిత శాస్త్రవేత్తలు, మేధావులు ప్రతీ సంవత్సరం మార్చి నెల 14 వ తేదిన "పై " డేగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు గణిత శాస్త్ర విద్యార్థులు " పై" ని రంగోలిలో చిత్రీకరించి వినూత్నంగా పై డే జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ శాస్త్రాలలో గణిత శాస్త్రం రారాజు అని అన్నారు. విద్యార్థులు గణితంపై పట్టు సంపాదించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్, రంగోలి పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణిత శాస్త్ర విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, గణిత శాస్త్ర విభాగాధిపతి సంతోష్ భాష్యం, యు మల్లికార్జునరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వర రావు, ఎల్ దివాకర రావు మరియు గణిత శాస్త్ర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పూరి టూ తిరుపతి ఎక్స్ప్రెస్ పునరుద్ధరణ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో కోవిడ్ సమయంలో నిలుపుదల చేసిన పూరి నుండి తిరుపతి మరియు తిరుపతి నుండి పూరి వెళ్ళు ఎక్స్ప్రెస్ రైలు ను గురువారం రైల్వే శాఖ అధికారులు పునరుద్ధరించారు. దానిలో భాగంగా గురువారం ఆ రైలును కొవ్వూరు రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పరిరక్షణ సమితి సభ్యులు రైలు డ్రైవర్లకు స్టేషన్ మాస్టర్ నుసాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పరిరక్షణ సమితి సభ్యులు నాళం శ్రీనివాస్ మాట్లాడుతూ కొవ్వూరు రైల్వే స్టేషన్లో గతంలో 36 రైళ్లను నిలుపుదల చేసేవారు అన్నారు. కోవిడ్ సమయంలో వీటిని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ రైళ్ల వలన పట్టణ ప్రజలతో పాటు కొవ్వూరు పరిసర ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులకు, విద్యార్థులకు సుదుర్గ ప్రాంతాలకు వెళ్లే వారికి ఎంతగానో ఉపయోగపడేది అన్నారు . కోవిడ్ అనంతరం నాలుగు రైళ్ళను మాత్రమే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని అందులో భాగంగా మరొక ఎక్స్ప్రెస్ సర

రోడ్లు భవనాలు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరుగా బాధ్యతలు స్వీకరించిన జి.కాంతు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా రోడ్లు భవనాలు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరుగా నూతనంగా నియమితులైన జి.కాంతు గురువారం బాధ్యతలు స్వీకరించి మధ్యాహ్నం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఆయన ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్టుల డవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థలో డిప్యుటేషన్‌పై పని చేసారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల సందర్శన

కాకినాడ/తుని, మేజర్ న్యూస్ : కాకినాడ, తుని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు జే.వెంకటరావు, కే.రామలక్ష్మి గురువారం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను సందర్శించారు. కాకినాడ, తుని నియోజకవర్గాలకు సంబంధించి జేఎన్టీయూకే సివిల్ బ్లాక్‌లో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌లను కేటాయించారు. పలువురు ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బందితో కలిసి అక్కడకు వెళ్లిన ఆర్వోలు ఆయా కేంద్రాల వద్ద కల్పించిన, కల్పించాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. పటిష్టవంతమైన సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు, విధి నిర్వహణలో ఉండే ఎన్నికల సిబ్బందికి ఎటువంటి అవాంతరం లేకుండా విధులు నిర్వర్తించేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి అక్కడ ఉన్న అధికారులకు సూచనలు ఇచ్చారు. వీరి వెంట తహసిల్దార్ దొర,ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ లు సీతాపతిరావు, నాయుడు, సర్వేయర్ ఆచార్యులు, ఏఈ రమేష్ ఇతర ఉద్యోగులు ఉన్నారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : 11వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ సిటిలో పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఆట్ల సత్యనారాయణ, చోడిశెట్టి శ్రీమన్నారాయణ 43 వార్డు అధ్యక్షులు, ఆకుల శ్రీనివాస్ 39వ వార్డు అధ్యక్షుల సమ్యుక్త ఆధ్వర్యంలో గురువారం పార్టీ జెండాని ఎగురవేసి, కేక్ కటింగ్ చేసుకుని ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతు రాబోయే నెలరోజులూ చాలా విలువైనవనీ అధికార వై.ఎస్.ఆర్ పార్టీ ఎన్నో కుట్రలూ, కుతంత్రాలు చేసి ఎలాగైనా ఎన్నికలలో నెగ్గాలని పన్నాగాలు పన్నుతుందనీ వాటన్నిటినీ కలిసికట్టుగా ఎదుర్కొని తిప్పికొట్టాలనీ, కూటమి ఎన్నికల హామీలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళి విజయాన్ని సాధించి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేసారు. అనంతరం సిటీ కార్యదర్శి లోవరాజు ఆధ్వర్యంలో వీరమహిళలకి సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, కాకినాడ సిటి

ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, అడబాల రాజేంద్రప్రసాద్, పెద్దిరెడ్డి భాస్కర్, వంశీ, ఎస్.కే. సమీర్, ఆదినారాయణ, మౌనిక్, మనోహర్ లాల్ గుప్తా, నకిలా సతీష్, మోస ఏసేబు, వాసిరెడ్డి సుబ్బారావు, వాసిరెడ్డి కుమార్, అగ్రహారపు సతీష్, గంగాధర్ సాధనాల, కంటా రవిశంకర్, పచ్చిపాల మధు, కోడి శ్రీను, జంపా రమణ, మండపాక దుర్గాప్రసాద్, ముత్యాల దుర్గాప్రసాద్, బుల్లెట్ శ్రీను, టి.వి.వి. సత్యనారాయణ, వీర మహిళలు మరియా, సుజాత, హైమావతి, రచ్చ ధనలక్ష్మి, రమణమ్మ, ఉమా, చోడిపల్లి సత్యవతి, రమ్య, దీప్తి, మావులూరి రాగిణి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ వేడుకలు

కరప, మేజర్ న్యూస్ : కరప మండల పరిధిలోని పెనుగుదురు గ్రామంలో జనసేన 12వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ రెడ్డిపల్లి నారాయణరావు, మాజీ ఎంపిటిసి తుమ్మలపల్లి మాచరరావు, జనసేన యువనేత రెడ్డిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు .కేకు కట్ చేసిన స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామం మొత్తం వారు వన్ సైడ్ అన్న విధంగా జనసేన, టిడిపి, బిజెపి కూటమికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. పవన్ కళ్యాణ్ పిఠాపురంలో పోటీ చేయడం ఆనందంగా ఉందని వారు హర్ష%శీ% వ్య చేశారు. రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెగా క్రెడిట్ అవుట్‌రీచ్ కాంపేనియిన్

అన్నవరం,మేజర్‌న్యూస్ : అన్నవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందు మెగా క్రెడిట్ అవుట్‌రీచ్ కాంపేనియిన్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు యూనియన్ బ్యాంకు రీజినల్ సాయి మనోహర్ అధ్యక్షత వహించి రుణాల మంజూరు పత్రాలు దరఖాస్తుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధములైన ఆర్థిక అవసరాలకు తగిన రుణ సదుపాయం అతి త్వరితగా యూనియన్ బ్యాంకు అందజేస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ అధికారులు రంగారావు, కె నారాయణ, శాఖధికారి ఈశ్వరరావు మరియు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు తెలుగుదేశం టికెట్టు సత్య ప్రభకు కేటాయించడంతో సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ను రెండవ జాబితాలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వరుపుల సత్య ప్రభకు కేటాయిస్తామని ప్రకటించడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. తొలిత స్థానిక బాలాజీ చౌక్ సెంటర్‌లో బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సత్య ప్రభను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడగుండి నాగబాబు, కోన వెంకటరమణ, పెంద్ర శ్రీను, ఎస్ బాబ్జి, బుగత శ్రీను, సామంతల గోపాలకృష్ణ, కోరాడ కృష్ణ, చింతపల్లి సత్యనారాయణ, గొర్ల లక్ష్మణ్ తదితర పార్టీ శ్రేణులు ఉన్నారు.

వాడవాడాలా బిజెపి జెండా స్థూపాలు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జండా స్థూపాలను కాకినాడ జిల్లా భారతీయ జనత పార్టీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ఉమ్మిడి వెంకట్రావు, కాకినాడ జిల్లా భారతీయ జనత పార్టీ కిసాన్ మోర్చ అధ్యక్షులు సింగిరి దేవ సత్య రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు యావత్ భారతదేశం గర్విస్తుంది అన్నారు. అనంతరం ఏలేశ్వరం మండలంలోనీ బద్రవరం, లింగంపర్తి, తిరుమాలి, ఎర్రవరం,పెద్దనాపల్లి గ్రామాలలో పర్యటించారు . ఈ కార్యక్రమంలో కందా వీర స్వామి, గంట బాలు, కూరాకుల రాజా, కర్రీ ధనరాజ్ , కొల్లా శ్రీనివాస్ , పోతాబత్తుల పెద్దబాబు, దొంతంశెట్టి చంద్ర శేఖర్, పలివెల కిషోర్ తదితరులున్నారు.

మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1 లక్ష విరాళం

ఏలూరు,మేజర్‌న్యూస్ : పోలీస్ ప్రధాన కార్యాలయం 2009 బ్యాచ్ సివిల్ కానిస్టేబుల్స్ అందరూ సేకరించిన రూ.1లక్ష విరాళంను కానిస్టేబుల్ కుటుంబానికి అందజేశారు. గత సంవత్సరం తుళ్లూరు బందో బస్తు డ్యూటీలో ఉన్న ప్రకాశం జిల్లాకు చెందిన పవన్ కుమార్ అనే కానిస్టేబుల్ పాము కాటుకు భలై మరణించినందున వారి కుటుంబానికి 2009 బ్యాచ్‌సివిల్‌కానిస్టేబుల్స్1లక్ష రూపాయలు వారి భార్యకి ఆర్థిక సహాయం చేశారు.ఆర్థిక విరాళాన్ని సహకరించిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ చేసిన దివంగత పవన్ కుమార్ బార్య.

ఎంసిసి,ఐటి,ఎఫ్ఎస్‌టి వంటి వాటిపై శిక్షణ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీఓ కార్యాలయంలో ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు ఆధ్వర్యంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిఎస్‌టి, వివిటి, ఎంసిసి, ఐటి, అకౌంటింగ్ టీమ్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో సీతారామారావు తెలుపుతూ ఎన్నికల విధులు ఎలా నిర్వహించాలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు నియోజకవర్గంలో 11వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి,ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఏలూరు పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు,కార్యకర్తలు,వీర మహిళల సమక్షంలో జనసేన పతాక ఆవిష్కరణ చేసి వేడుకగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్త బీ.వి.రాఘవయ్య చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరపున జనసైనికులకు,జనసేన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తునన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, అధికార ప్రతినిధి అల్లు చరణ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు, నాయకులు బోండా రాము నాయుడు, వీరంకి పండు,తుమరాడ రమణ, నిమ్మల శ్రీను,సురేష్, బాబు, నూకల సాయి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ మాటే మాకు శాసనం

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపుసంక్షేమ సంఘం

ఏలూరు,మేజర్ న్యూస్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాటే మాకు శాసనమని అంధ్రప్రదేశ్‌రాష్ట్ర కాపుసంక్షేమసంఘం అధ్యక్షులు పులి శ్రీరాములు అన్నారు. ఏలూరు లో జరిగిన కాపుసంక్షేమ సంఘ ప్రారంభ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ తమకు యంఎల్ఎ,యంపి పదవులు వద్దన్నారు. పవన్ కల్యాణ్ కు ఎటువంటి సలహాలు,సూచనలు ఇవ్వమని,లేఖలు కూడా రాయమని అన్నారు.ఆయన ఏ నిర్ణయాలు తీసుకున్నా ప్రశ్నించమన్నారు.ఈ కార్యక్రమంలో మోటేపల్లి చంద్రశేఖర్,కొటారు ఆదిశేషు,పూజారి నిరంజన్,శాయన దాశరథి సామర్ల వెంకటేశ్వరరావు వాసరాజు బడే సతీష్ నాయుడు సుధాబత్తుల శ్రీదేవి తన్నీరు బుజ్జి వంగల శివ పాటే రాంబాబు విటాల శేషగిరి పాలేటి భాస్కర్ రావు సుధాబత్తుల రాజేష్ నాయుడుమంచెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాసవిలో లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: శ్రీవాసవికన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో ఫాల్గుణ మాసం చవితి పురస్కరించుకొని లక్ష్మీ గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉదయం 6 గంటల నుండి విగ్నేశ్వరపూజ, మహాన్యాసం అనంతరంలక్ష్మీ గణపతి స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతలు పలరసాలు సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేసి అలంకరణ చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నున్న బాల త్రిపుర సుందర్రావు పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య అధ్యక్షులు కొర్లపర రాము, కోశాధికారి బోగవిల్లి రమేష్ ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, కృష్ణ కుమార్, పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి కి నీరాజన మంత్రపుష్పం చేసి పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శి మాట్లాడుతూ ఫాల్గుణ మాసంచవితి పురస్కరించుకొని లక్ష్మీగణపతి స్వామివారికి విశేషంగా అభిషేకం చేయడం జరిగినది అనేకమంది భక్తులు అభిషేకంలో పాల్గొన్నారుప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని , ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు

జనసేన - టీడీపీ - బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి

- ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ - మాజీ ఎమ్మెల్యే, కోకోఆర్డినేటర్‌లతో కలిసి ఇంటింటా ప్రచారం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం జెడ్.బావారం గ్రామంలో కాకినాడ రూరల్ టీడీపీ కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, కో కోఆర్డినేటర్ కటకంసెట్టీ బాబీ మరియు కరప మండలం అధ్యక్షులు దేవు వెంకన్నతో కలిసి కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన, టీడీపి, బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ ఇంటింటా ప్రచారం చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు వారి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ రాష్ట్రంలో, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి జనసేన - టీడీపీ - బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపి, బీజేపీ పార్టీల నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పిఎం-యు ఎస్ హెచ్ ఏ) పథకం ద్వారా రూ 5 కోట్లు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత ఒక ప్రకటన తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మంజూరైన రూ 5 కోట్లులో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు అదనపు తరగతుల భవన నిర్మాణాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. మిగిలిన 50 లక్షలు మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు, ప్లే గ్రౌండ్ తదితర వాటికి వినియోగిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నిధులు మంజూరు కావడంతో కళాశాల మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయోగమూర్తి తదితరులు ఉన్నారు

విద్యుత్ మొండి బకాయిలను సత్వరం వసూలు చేయాలి..

జగ్గంపేట, మేజర్ న్యూస్ : విద్యుత్ మొండి బకాయిలను సత్వరం వసూలు చెయ్యాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ, ఈపీ,డీసీఎల్ మూర్తి, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ ఆదినారాయణరావు అన్నారు. గురువారం జగ్గంపేట ఎలక్ట్రికల్ డి ఈ కార్యాలయంలో డి ఈ కే రత్నాలరావు ఆధ్వర్యంలో జగ్గంపేట డివిజన్ పరిధిలోని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట సబ్ డివిజన్ల పరిధిలో ఏడిఈ, ఏఈ, అకౌంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మూర్తి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి 8 కోట్ల బకాయిలు ఉండగా ఇప్పటివరకు మొత్తం 88 కోట్లు మొండి బకాయిలు ఉన్నాయన్నారు. వాటి వసూళ్లకు సత్వరం చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లేనిపక్షంలో విజిలెన్స్ దాడుల ద్వారా రికవరీ చేపట్టడం జరుగుతుందన్నారు.

కొత్తపేట సీటును గెలిపించి మా అధినాయకులకు కానుకగా ఇవ్వడమే మా లక్ష్యం : బండారు బ్రదర్స్

రావులపాలెం,మేజర్‌న్యూస్:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం టిడిపి పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం, జనసేన పార్టీ లఆత్మీయ సమావేశం.వచ్చే ఎన్నికలలో కొత్తపేట సీటును గెలిపించుకుని తెలుగుదేశం,జనసేన పార్టీల అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు కానుకగా ఇస్తామని నియోజకవర్గ టిడిపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌లు అన్నారు.రావులపాలెం టీడిపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తల ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు బైబిల్ లో మాట ఎప్పుడూ చెప్తుంటారు తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడతాడు అని.

పవన్ కళ్యాణ్ గారు కూడా దానినే పాటిస్తూ ఎంత ఒత్తిడి ఉన్నా రాష్ట్రం ప్రయోజనాల కోసం,రాష్ట్ర ప్రజల కోసం ఆయన ఎంత తగ్గించుకుంటున్నారో అంత హెచ్చింపబడుతున్నారు.ధన బలం,రౌడీయిజం ఉన్న సైకో జగన్ నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే కృష్ణార్జునులు కలవాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ కలసి పోరాడదాం అని నిర్ణయించుకున్న నాటి నుండే మనకి మంచి రోజులు రాబోతున్నాయన్న ఆనందం ప్రజల కళ్ళల్లో చూసాం.రాష్ట్రం కోసం మా అధినేతలే కాదు నియోజకవర్గ ప్రజల కోసం మేము సైతం కలసి పనిచేస్తాం అని ముందుకు వచ్చిన నియోజకవర్గ జనసేనాని సోదరుడు శ్రీనివాస్ కు,జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.నేటి వరకూ నేను చెప్పిందే వేదంలా పాటిస్తూ నాకు ఏనాడు ఎదురుచెప్పకుండా నన్ను తమ భుజ స్కందాలపై మోస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.మీరు చేసే ఈ యుద్ధంలో మేము సైతం అంటూ ముందుకొచ్చిన మన జనసేన పార్టీ శ్రేణుల గౌరవం ఏ మాత్రం తగ్గకుండా,గ్రామాల్లో సైతం వారికి ప్రాధాన్యతను ఇస్తూ అందరూ కలసి మెలసి పని చేయాలని కోరుతున్నాను.తెలుగుదేశం జనసేన పార్టీలు నాకు రెండు కళ్ళు లాంటివని బండారు సత్యానందరావు అన్నారు. రాష్ట్రంలో ఉన్న అవినీతి,అరాచక జగన్ పాలనకుకొత్తపేటలో సాగుతున్న జగ్గిరెడ్డి, అవినీతి,అరాచక,

భూకబ్జాలు,అక్రమ ఇసుక త్రవ్వకాల,అక్రమ మట్టి త్రవ్వకాల పాలనకు చరమగీతం పాడటమే మన లక్ష్యం.నన్ను మీరంతా పెద్దాయన అంటూ ఎంత గౌరవంగా చూసుకున్నారో నా తమ్ముడు శ్రీనివాస్ ని కూడా అంతే గౌరవంగా చూసుకోవాలని మనవి చేస్తున్నాను.

మీరంతా కలసి పోరాడి,కష్టపడి పనిచేసి కొత్తపేటలో విజయపు ఢంకా మోగించి చంద్రబాబునాయుడు గారికి,పవన్ కళ్యాణ్ గారికి కానుకగా ఇవ్వాలని కోరుతున్నాను.ఇక నుండి తెలుగుదేశం,జనసేన పార్టీ శ్రేణులు అంతా నాకు ఒకే కుటుంబ సభ్యులు.నేను ఈ స్థాయికి ఎదగడానికి నా వెనుకు ఉన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒక కన్ను అయితేఇక నుండి నన్ను మరో మెట్టు ఎక్కించడానికి వచ్చిన జనసేన కుటుంబ సభ్యులు మరో కన్ను అన్నారు.కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జీ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా సోదరుడు సత్యానందరావు గెలుపుకు కృషి చేస్తానని అన్నారు.

ప్రతీ కుటుంబంలో మామూలుగా చిన్న చిన్న గొడవలు, పట్టింపులు ఉంటాయి.అలాగే మన ఇరు పార్టీల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉన్నా అవన్నీ పక్కన పెట్టి మనమంతా కలసి కృషి చెయ్యాలని కోరుతున్నానని అన్నారు.అత్యధిక మెజారిటీతో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావుని గెలిపించేందుకు జనసేన సైనికులు అంతా కృషి చేయాలని బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన ముఖ్య నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.